# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 16 ఆగస్టు, 2025 | పేజీలు :08


## సింగితం ప్రాజెక్టు ఒక గేటు ఎత్తివేత



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వలన సింగితం ప్రాజెక్టులోకి 300 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నందునా 300 క్యూసెక్కుల నీటిని సింగితం ప్రాజెక్టు 3 గేట్ల ద్వారా నీటిని దిగువన ఉన్న నిజాంసాగర్‌లోకి విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సింగితం రిజర్వాయర్ 416.550 మీటర్లకు గాను ప్రాజెక్టులో 415.900 మీటర్ల నీరు నిల్వ ఉండగా రిజర్వాయర్ నర్వ గ్రామ శివారులోని తూము వద్ద బుంగ పడడంతో అధికారులు ఇసుక బస్తాలు వేసి నీరు వృదా కాకుండా అరికట్టారు. పరిస్థితి విషమిస్తుండడంతో ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటిని నిజాంసాగర్ ప్రదాన కాలువకు మళ్లించారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి

# భారీగా ఇన్‌ఫ్లో



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో గల సింగూరు ప రాజెక్టు నుండి నిజాంసాగర్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుందని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి భారీగా ఇన్‌ఫ్లో వస్తుండడంతో శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 9400 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను ప్రస్థుతం ప్రాజెక్టులో 1394.23 అడుగులు, 6.23 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఎగువ నుండి 9400 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో కొనసాగుతుందన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో గల సింగూరు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 523.600 మీటర్లకు గాను 522.085 మీటర్లు, 29.917 టీఎంసీలకు గాను 22.022 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు పేర్కొన్నారు. సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి 7694 క్యూసెక్కుల వరదనీరు వస్తుండడంతో ప్రాజెక్టు ఒక గేటు ఎత్తివేసి 10,838 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్‌లోకి విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ఇండియన్ సైన్ ల్యాంగ్వేజ్‌లో

# జాతీయ గీతం ఆలపించిన కలెక్టర్



**ప్రజాపక్షం/కరీంనగర్:** స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా కరీంనగర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజి వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బధిర విద్యార్థులతో కలిసి ఇండియన్ సైన్ ల్యాంగ్వేజ్ లో జాతీయ గీతాన్ని ఆలపించారు.

దివ్యాంగుల సమస్యల్ని, బావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు కరీంగనర్ జిల్లాలోని అధికారులకు ఇండియన్ సైన్ ల్యాంగ్వేజ్ బేసిక్స్‌పై కలెక్టర్ పమేలా సత్పతి శిక్షణ ఇప్పించారు. ఏడు రోజుల పాటు ఇచ్చిన ఈ శిక్షణ లో అధికారులు సైన్ ల్యాంగ్వేజ్ లో బేసిక్స్ నేర్చుకున్నారు. తద్వారా బధిరుల విన్నపాలు సులభంగా అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించాలన్నది ఈ శిక్షణ ఉద్దేశం. ఇందులో భాగంగా కరీంనగర్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు, బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి సైన్ ల్యాంగ్వేజ్ లో జాతీయ గీతం ఆలపించారు.

## మహనీయుల త్యాగఫలమే

# భారతదేశానికి స్వాతంత్ర్యం

### మంత్రి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి:** ఎందరో మహానుభావుల త్యాగాలతోనే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని దేశం కోసం ప్రాణాలర్పించిన అమరులను స్మరించుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. భారత దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర ఉందని సమానత్వం హక్కులు, సామాజిక న్యాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చే క్రమంలో ఆంగ్లేయుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన యోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణీ కాంతా కుమారీ, ఏఎంసి చైర్‌పర్సన్ చిలుముల లావణ్య, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, సుముఖ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ నాగలక్ష్మి, రఫియోద్దీన్, గణేష్, మహేందర్,సత్యం, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను రంగు రంగు జెండాలతో శోభాయమానంగా తీర్చిదిద్దుకున్నారు. జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు , ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుని నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో నవీన్‌కుమార్, ఎంపిడివో కార్యాలయంలో ప్రత్యేక అధికారి తిరుపతిరావు, మున్సిపల్ కార్యాలయంలో కె.నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరేష్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి శ్రీకీర్తన, వ్యవసాయ కార్యాలయంలో ఏవో వంశీకృష్ణ, ఫైర్ స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్ పవన్, మహేష్, ప్యాక్స్‌లో చైర్మన్ మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి ఆధ్వర్యంలో సమాజ సేవకుడు దుర్గయ్య, ఇంటిగ్రేటెడ్ వసతిగృహంలో వార్డెన్ సత్యనారాయణ, నవోదయ పాఠశాలలో ప్రిన్సిపల్ మంగతాయారు. గిర్వాణి పాఠశాలలో చైర్మన్ కొండ గంగయ్య, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో హెచ్‌ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఐవివై పాఠశాలలో స్వాతంత్ర వేడుకలు

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్: కరీంనగర్‌లోని ఐవివై పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని చూపరులను ఆకట్టుకున్నారు. చైర్మన్ పసుల మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల స్వాతంత్ర సమరయోధుల జీవిత గాథలను తెలుసుకోవాలని, సమాజానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. డైరెక్టర్ పసుల జయశ్రీ, ప్రిన్సిపాల్ మాలతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### బ్లూ బెల్స్‌లో

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్: కరీంనగర్‌లోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసారు. స్వాతంత్రం మనకు బహుమతిగా రాలేదని, అనేక మంది వీరమరణాలు, త్యాగాల ద్వారా లభించిందని పేర్కొన్నారు. దేశానికి నిజమైన గౌరవం చూపాలంటే ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో పనిచేయాలన్నారు.

### శాతవాహనలో

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్: శాతవాహన విశ్వవిద్యాలయంలో పరిపాలనా భవనంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్‌కుమార్ జాతీయ పతాకం ఎగురవేసి ఉద్యోగులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమాజాన్ని విద్యతోనే మార్చాలని, ఆ విద్యను అభ్యసించాలంటే విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వాటి కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తాయన్నారు. యూనివర్సిటీని అన్ని రంగాల్లో ముందుంచడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్, ఓఎస్‌డి టు విసి డా.హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా.సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జయంతి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుజాత, డా.మనోహర్, డా.శ్రీరంగ ప్రసాద్, వరప్రసాద్, వివిధ విభాగాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### మానేరులో

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్: కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో శుక్రవారం 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. విద్యాసంస్థల ఆవరణలను త్రివర్ణ రంగులతో అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో విద్యార్థులు, యువత ప్రముఖ పాత్ర పోషించాలని సూచించారు. ఈ వేడుకల్లో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, కో ఆర్డినేటర్లు, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో



ప్రజాపక్షం/చిగురుమామిడి: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చిగురుమామిడి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులు నిర్ణీత సమయంలో జాతీయ జెండాను శుక్రవారం ఎగురవేశారు. కామ్రేడ్ ముస్కు రాజిరెడ్డి స్మారక సిపిఐ భవనంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ వెంకట రమణారెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో మధుసూదన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో పావని, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయికృష్ణ, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధికార ప్రతినిధి చిట్టిమల్ల రవీందర్, బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోలోజు సంతోష్, ఆటో యూనియన్ అధ్యక్షులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలని చెప్పారు. ఆంగ్లేయుల పాలనలో భారతదేశంలోని ప్రజలు ఎన్నో కష్టనష్టాలు వచ్చి ఎందరో మహావీరుల రక్తతర్పణంచే స్వాతంత్రం సంపాదించుకున్నామని చెప్పారు.

## పెద్దపల్లి టౌన్ లో



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ గౌరవాన్ని చాటేలా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం పోరాటంలో ఎందరో వీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశభక్తిని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలి అని తెలిపారు. పలువురు విద్యార్థుల ఉపన్యాసాలు ఆలోచింపజేశాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ సంస్కృతుల, జాతీయ నాయకుల వేషధారణలో వచ్చి ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్ షో అందరినీ ఆశ్చర్యచకితులని చేసింది. కార్యక్రమం అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. కన్నుల పండువగా సాగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే



ప్రజాపక్షం/కరీంనగర్: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌తో పాటు పలువురు నేతలు హాజరు కాగా కవ్వంపల్లి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే అందరూ కృషి చేయాలన్నారు. ఈ దేశంలో చొరబడ్డ మతతత్వ శక్తులు ఏదో విధంగా భారత ప్రజాస్వామ్యాన్ని కబలించి వేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని, ఓటు చోరీ కేసు ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ఎన్నో పరిశ్రమలను స్థాపించి, విశ్వవిద్యాలయాలను, ప్రాజెక్టులను ఐఐటి ఎయిమ్స్ లాంటి భారీ విద్యారంగ సంస్థలను నెలకొల్పడంతో పాటు బ్యాంకుల జాతీయకరణ చేయడం, ఐటి టెక్నాలజీని ఈ దేశంలో ప్రవేశపెట్టడం, ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం వంటి అన్ని రంగాల్లో పరుగులు పెట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు వంటి స్వర్గీయ నేతలు అందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పత్తి మధుకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, వెన్న రాజమల్లయ్య, బొబ్బిలి విక్టర్, ముస్తాక్ అహ్మద్, సోహెల్, సయ్యద్ జమాలుద్దీన్, పర్వత మల్లేశం, అహమ్మద్ అలీ, గడప శ్రీనివాస్, అడపసాగర్, జిల్లోజు రాజు, వెన్నం రజిత రెడ్డి, దుండిగల మధు, పొన్నం మధు, మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/హుజూరాబాద్ : రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూపర్ బజార్‌లోని రత్నపాలి క్లినిక్ ముందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హుజూరాబాద్ మండల అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్, జెండా ఎగురవేయడం జరిగింది. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తరువాత వారు మాట్లాడుతూ భారతావని స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్‌ల పోరాట ఫలితాన్ని ఎన్ని తరాలైనా మర్చిపోలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సుంకరి మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సొల్లు మహేందర్, కోశాధికారి గుడిశాల సదానందం, జాయింట్ సెక్రటరీ మంచికట్ల రవీందర్, ఉపాధ్యక్షుడు బింగి శ్రీనివాస్, ప్రభాకర్, సుధాకర్, రఘునాథం, రాజమల్లు, శ్రీకాంత్, తిరుపతి, దాసి, రవీందర్, పాల్గొన్నారు.

### కరీంనగర్ లో

ప్రజాపక్షం/కరీంనగర్: బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు కార్యాలయం వద్ద నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంద్రాగస్టు వేడుకల కోసం పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత ఐదు రోజులుగా తిరంగా అభియాన్ పేరిట విస్తృత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తిరంగా యాత్రలు, మహనీయుల విగ్రహాల శుద్ధి, ప్రతి ఇంటిపై జెండా ఎగురవేసే కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయన్నారు. తిరంగా అభియాన్ కార్యక్రమాలు ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొట్టె మురళీకృష్ణ, పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, పాల్గొన్నారు.

### ఇండియన్ రెడ్‌క్రాస్‌లో

ప్రజాపక్షం/కరీంనగర్: 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి బ్లడ్ సెంటర్‌లో జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, పోరెడ్డి శ్రీహరిరెడ్డి, ఉట్కూరి రాధాకృష్ణరెడ్డి, మునీందర్, జి.ఓంకార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డి.కృష్ణమూర్తి, డా.ఎంఎల్‌ఎన్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాలగణేష్ యూత్ ఆధ్వర్యంలో..

ప్రజాపక్షం/కరీంనగర్: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గణేష్‌నగర్‌లోని బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీ వాసులు పాల్గొన్నారు.

### తీగలగుట్టపల్లిలో

ప్రజాపక్షం/కరీంనగర్: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒకటవ డివిజన్ తీగలగుట్టపల్లిలోని అయ్యప్పటెంపుల్ చౌరస్తా వద్ద, చంద్రపురి కాలనీలో జెండా ఆవిష్కరించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, అంబేద్కర్ యూత్ క్లబ్ దగ్గర, డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ చేయగా ఆయా కార్యక్రమంలో ప్రజలు, నాయకులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కరీంనగర్ టౌన్‌లో

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్: 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సుడా కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మువ్వన్నెల జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిపేటలో

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ సుజాత ,ఎంపిడీఓ గుండోజు సత్తయ్య, పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ లు రాహుల్ రెడ్డి, మోతిరాం, ప్రాథమిక సహకార సంఘం వద్ద సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మన్ రావు జెండా వందనం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి, విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా సుజాత అందుకున్నారు.

# రాయితీపై వ్యవసాయ పరికరాలు
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/ముస్తాబాద్: ముస్తాబాద్ మండల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ 202526 సంవత్సరానికి గాను రాయితీపై వ్యవసాయ పరికరాలను పొందడానికి రైతులు ఆగస్టు 23 వరకు దరఖాస్తు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు. ఈ రాయితీ ఎస్సీ, ఎస్టీ రైతులు, మహిళా రైతులు ఐదు ఎకరాలు లోపల సన్న చిన్న కారు రైతులకు 50శాతం ఇతర రైతులకు 40 శాతం రాయితీ తో వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరు గు తుందని అన్నారు. అందుబాటులో ఉన్న పనిము ట్ల వివరాలు బ్యాటరీ స్పేయర్, పవర్ స్పేయర్, రోడ వేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, కల్టివేటర్, పవర్ టి ల్లర్, స్టాబేలర్, రాయితీ పొందడానికి రైతులు దర ఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ పనిముట్ల కోసం ఆర్‌సి, రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలతో సంబంధిత వ్యవసాయ విస్తర ణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

ప్రజాపక్షం/పెద్దపల్లి : ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్ర వారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని, అందులో భాగంగా మహాలక్ష్మి పథకం, పేదలపై పై భారం పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా, గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ ను ప్రజలకు ఉచితంగా అందిస్తుందని,పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు.

అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు.10వ తరగతి, ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.త

## విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందాలి



ప్రజాపక్షం/చందుర్తి : విద్యార్థుల్లో స్నేహపూర్వకమైన పోటీతత్వం పెంపొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండం లోని మల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్‌చంద్ర శుక్రవారం అన్నారు.79 వ భారత స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా చందుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ని ర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వి ద్యార్థులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య, కార్యవర్గ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు అం దజేశారు. అలాగే పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కు సహకరించిన పలువురు గ్రామస్తులను శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లిని గెంటేసిన తనయుడు



ప్రజాపక్షం/శంకరపట్నం: కన్నతల్లిని చివరి సమయంలో కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన తనయుడే క ర్కశంగా వ్యవహరించి సభ్య సమాజమే తలదిం చుకు నేలా చేశాడు ఒక ప్రబుద్ధుడు. పెన్షన్ డబ్బుల వివరాలు చెప్పాలంటూ తల్లిని ఇంట్లో నుంచి గెంటేసిన హృదయ విదారక సంఘటన కరీంనగర్ జిల్లా శంకర పట్నం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వె ళ్తే శంకర పట్నం మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన వెంగల లచ్చవ్వ కి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉంది. లక్ష్మి మ ల్లయ్య దంపతులు కష్టపడి 20 ఎకరాల భూమిని సం పాదించి తమ కుమారుల కు, కుమార్తెకు ఇచ్చేశారు. భర్త మల్లయ్య చనిపోవడం తో లక్ష్మి కుమారుల వద్ద జీవనం కొనసాగిస్తుంది. తన కొచ్చిన కొద్ది పాటి పెన్షన్ ను తన మందులకు ఉపయోగించు కుంటూ ముగ్గురు పిల్లల వద్ద ఉంటుంది. అ యతే లచ్చవ్వ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఒక్క కుమారుడు 10 రోజుల చొ ప్పున తమ వద్ద ఉండడాని ఇక అంగీకారం కుదుర్చుకు న్నారు. రెండో కుమారు డు వద్ద నుంచి పెద్ద కుమారు డు రాజకొమురయ్య వ ద్దకు వచ్చిన తల్లిని పెన్షన్ ఏం చేస్తున్నావు? వివరాలు చెప్పాలంటూ నిలదీశాడు. పెన్షన్ డబ్బులు ఇస్తేనే త న వద్ద ఉంచుకుంటానని అప్ప టి వరకు ఇంట్లోకి రా వద్దంటూ కన్నతల్లిని ఇంట్లో నుంచి బయటకు గెంటే శాడు. అంతటితో ఆగకుండా ఏకంగా తల్లిని తీసుకు వచ్చి తాడికల్ గ్రామ పం చాయతీ సమీపంలో వదిలేశాడు. గ్రామస్తు లంతా లక్ష్మి వద్దకు వెళ్లి వివరాలు తె లుసుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ల క్ష్మి వద్ద జరిగిన సంఘటన వివరాలు తెలుసుకున్నా రు. లక్ష్మి పెద్ద కుమారుడు రాజకొమురయ్యను పిలిపి ంచి సమస్య ఏమైనా ఉంటే పోలీస్‌స్టేషన్‌కు రా వాలని, అంతే తప్ప తల్లిని రోడ్డు మీద వదిలేయకూడ దని మం దలించారు. వెంటనే తల్లిని తీసుకుని ఇంటి కి వెళ్లాల్సి దిగా సూచించారు. దీంతో లచ్చవ్వ పెద్ద కుమారుడు రాజకొముర య్య తల్లిని ఆటోలో ఇంటికి తీసుకెళ్లాడు ఇదంతా చూ సిన గ్రామస్తులు కన్నతల్లిని రోడ్డుమీద వ దిలేయడా న్ని ఖండించారు. ఈ విషయమై కేశపట్న ం ఎస్సై శేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల విషయంలో అశ్రద్ధ చూపి తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కుటుంబం లో ఏవైనా సమస్యలు వస్తే నేరుగా తన వ ద్దకు రావాలని, తల్లిదండ్రులను ఇంట్లో నుంచి గెం టివేసే రోడ్డుపై వది లేసి కేసులు నమోదు చేస్తానని హెచ్చరించారు.

## పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామంలోని శర్వాణి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. చిన్నికృష్ణులు ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు.కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పాత్రికేయుల పరామర్శ

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన దాసరి శశిరేఖ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతురాలి కుమారుడైన ముత్తారం వ్యవసాయ సహకార సంఘం సీఈవో దాసరి ప్రసాద్ గౌడ్ ని ముత్తారం మండల పాత్రికేయులు శ్రీధర్ రావు, సంతోష్, చిరంజీవి, కిరణ్, శ్రీధర్, లక్ష్మణ్,మహేందర్ శుక్రవారం పరామర్శించి తన తల్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తండ్రి జ్ఞాపకార్థం టెలివిజన్ వితరణ

ప్రజాపక్షం/వీర్నపల్లి: మండల కేంద్రంలోని గర్జన పల్లి గ్రామానికి చెందిన కీ॥శే॥ న్యాత రాజయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారులు రాజేందర్, రాజశేఖర్, రంజిత్, వినోద్‌లు పదివేల రుపాయాల విలువైన టెలివిజన్‌ను మొదటి అంగన్వాడీ సెంటర్‌కి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వితరణ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నలిమేటి సుశీల, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, రాకేష్ గౌడ్, గజ్జెల ప్రశాంత్, ఏఇఓ వెంకట రమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజన్, తిరుపతి, శేఖర్, గజ్జెల ఆనందం తదితరులు ఉన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల: జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చిన్నారులు గోపికలు కృష్ణుని వేషాధారణలో ప్రేక్షకుల మనసును దోచుకున్నారు. ఉట్టి కొడుతూ నృత్యాలు చేస్తూ చూపరులకు కనువిం దు కలిగించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వొడితల ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/వీణవంక: కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్‌బాబు 37వ జన్మదినం సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నిత్యం నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉండి తనదైన శైలిలో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, కుర్మిండ్ల తిరుపతయ్య, చిన్నాల ఐలయ్య, ఒరెం శ్రీనివాస్, మ్యాక వీరయ్య, పంజాల సతీష్, పర్లపల్లి రమేష్, ధర్మకర్త జన్నుతుల మధుకర్‌రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడికుమార్, రాచపల్లి సంపత్, ఉపేందర్ రెడ్డి, బండారి లక్ష్మణ్, మ్యాదగోని కుమారస్వామి, అంది కుమార్, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ అవార్డు అందుకున్న డా.మోహన్‌రెడ్డి



ప్రజాపక్షం/జమ్మికుంట: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్‌గా విధులు నిర్వహిస్తున్న అడిదెల మోహన్‌రెడ్డి స్వాతంత్ర వేడుకల సందర్భంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటరమణచే జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్‌ఘా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి సమయపాలన, క్రమశిక్షణతో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై జమ్మికుంట మండల గ్రామీణ పట్టణ ప్రజలకు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులవడానికి అందించిన విశిష్ఠ సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ం దు, జిల్లా ప్రోగ్రాం అధికారి డా.జనఐవేరియా, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. వార్తకు ఫోటో ఉంది

## ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/జమ్మికుంట: ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడంలో జమ్మికుంట మండలం మడిపల్లి ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ముందుంటుందని మాట్ల రాకేష్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమరులైన భారత జవాన్లను స్మరించుకుంటూ ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 17 మంది సభ్యులు రక్తదానం చేశారు. అనంతరం ఐకాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం ఇవ్వడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, మున్ముందు అనేక సామాజిక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# మహానుభావుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యం

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల మండలంలో 79 వ భారతదేశ స్వాతంత్ర దినోత్సవాన్ని జగిత్యాల అర్బన్, రూరల్ మండల సంబధిత ప్రజా పరిషత్ కార్యాలయలలో, జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్, తహసీల్దార్ కార్యాలయలలో, మండల విద్యాధికారుల కార్యాలయాలలో, మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో, పోలాస జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో, మండలంలోని జగిత్యాల, కల్లెడ ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక అధికారులు, కండ్లపెల్లి మోడల్ స్కూల్, ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలో సంబధిత పలు హోదాలలో అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్యధ్యామం గురించి సంభందిత అధికారులు, పోలీసులు అధికారులు, పిఏసిఎస్ సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు సందేశాలు ఇచ్చారు. అనంతరం మిఠాయిలు పంచుకుని స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎం.ఆర్.ఓలు, ఎంఎఓలు, ఎంఈఓలు, పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినూత్నంగా సీనియర్ సిటిజన్, అనాథ వృద్ధురాలు ముత్యాల చంద్రవ్వతో జెండా ఆవిష్కరించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గౌరి శంకర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాధరనంగా జెండా ఆవిష్కరణ ముఖ్యమైన అధినేతలతో ఆవిష్కరణ చేస్తే ఇక్కడ ఆనాథ వృద్ధురాలితో చేయడం విశేషం. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అనిల్, ముత్తయ్య గౌడ్, జగదీశ్వర్, మజీద్, బాబ్జి, షరీఫ్, చంద్రమోహన్ రెడ్డి, కట్టెల బాబు, కిషోర్, రవికాంత్, విజయ్, నరేష్, రమేష్, మోయిజ్, విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

### ముస్తాబాద్ లో

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ సెస్ కార్యాలయంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, సెస్ ఏఈ విష్ణు తేజ, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

### మల్యాలలో

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ,వివిధ పార్టీ కార్యాలయాలు, ఆయా ప్రైవేట్ పాఠశాల్లలో,వివిధ కుల సంఘాలు, కొండగట్టు ఆంజనేయస్వామి కార్యాలయం వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు .అనంతరం గౌరవ వందనం చేసి నాయకులు, అధికారులు తమ దేశభక్తిని చాటుకున్నారు.మండలం లో పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు జెండాలు చేతపట్టుకొని ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు.

### మెట్ పల్లిలో

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శక్రవారం మెట్ పల్లి కోర్టు ఆవరణలో సీనియర్ సీవిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎందరో త్యాగనీయుల కృషి ఫిలితంగా ఈనాడు మనం స్వాతంత్ర ఫలాల్ని అనుభవిస్తున్నామని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటిల్లో గెలుపోందిన విజేతలకు ఆయన బహుమతుల్ని అందజేశారు. ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షలు కంతి మోహన్ రెడ్డి, రాజశేఖర్, ప్రధాన కార్యదర్మి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్మి గజేల్లి రామదాసు, శంకర్, ఈసి , కార్యవర్గ సభ్యులు , బార్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీస్ లు పాల్గోన్నారు.

## ధర్మపురిలో

**ప్రజాపక్షం / ధర్మపురి :** భారత దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు వేకువ జామున నుండి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రభాత బేరి నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహానుభావుల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి వై. జానకి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మార్కెట్ యార్డులో చైర్‌పర్సన్ చిలుముల లావణ్య, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ ఎలపాటి రాం నర్సింహరెడ్డి, ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ ఠాకూర్ మహేందర్ సింగ్, అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు ములుగూరి రమేష్‌లు జాతీయ జెండాను రెపరెపలాడించారు.

**ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం



మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శుక్రవారం 15ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బిఎస్ఎస్ వర ప్రసాద్, మండల పరిషత్‌లో మహమ్మద్ సలీం, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యామార్కెట్ కమిటీ శ్రీకాంత్ రెడ్డి, తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి, ప్రయివేట్ పాఠశాలలు, కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## కొడిమ్యాలలో

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఇతరాత్ర సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కిరణ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సందీప్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో జ్యోతి, టీయూడబ్ల్యుజేహెచ్143 ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు బూర్ల రమేష్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారు దేశానికి చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు పర్లపెల్లి ఏలీయా, మండల పాస్టర్లు కొత్తూరి రత్నం, బల్ల అబ్రహం, అహరోన్, ఎలీసా, స్టీపెన్, , సంజీవ్, శ్యాంపాల్ పాల్గొన్నారు

**కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇమ్రాన్‌ఖాన్, ఎన్ఎస్ఎస్, పీవో గంగాప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, పాల్గొన్నారు

## గొల్లపల్లిలో



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ,శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు , కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలు ఎగురవేసి, సీట్లు పంపిణీ చేశారు.ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ మజీద్ ,పోలీస్ స్టేషన్లో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ,ఎంపీడీవో కార్యాలయంలో రామ్ రెడ్డి, ఏఎంసీ కార్యాలయంలో భీమ సంతోష్, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని కరుణ, పశు వైద్యశాలలో డాక్టర్ రవీందర్ ,ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నరేష్, పిఎసిఎస్ కార్యాలయంలో రాజా సుమన్ రావు,మండల సమైక్య కార్యాలయంలో ఏపిఎం విమోచన ,అధ్యక్షురాలు,మార్గం వజ్ర, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏడి వరుణ్ కుమార్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ రవి ,కస్తూర్బా పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వివిధ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ,పాఠశాలలలో ఉపాధ్యాయులు, జాతీయ జెండాను ఎగురవేశారు .ముందుగా మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలనలో మగ్గిపోయిన భారతీయుల జీవితాలకు 15 ఆగస్టు 1947న బ్రిటిష్ బానిస సంకెళ్ళను తెంచి భారతీయ పౌరులందరికీ స్వేచ్ఛ స్వాతంత్రం కల్పించుటకు ఎందరో మహానుభావులు మహనీయులు ప్రాణత్యాగాల ఫలితమే మనం ఇప్పుడు జరుపుకుంటున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అని కొనియాడారు.

## గ్రామ గ్రామాన జాతీయ జెండాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జమ్మికుంట:** 79వ స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా శుక్రవారం మండలంలోని ప్రతి గ్రామంలో, జమ్మికుంట పట్టణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో సిఐ రామకృష్ణగౌడ్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటరెడ్డి మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ మాధవిలత, అని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### ముత్తారంలో

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నరేష్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ యాదగిరిరావు, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ అమరేందర్ రావు, ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి హరిప్రసాద్, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎస్సారెస్పీ మాజీ చైర్మెన్ చల్ల సమ్మయ్య తోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,వివిధ పార్టీలు,అమాలి సంఘాలు, అంగన్వాడి కేంద్రాల్లో,ఆటో యూనియన్ లతో పాటు తదితరుల ఆధ్వర్యంలో జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు, ప్రజలకు స్వీట్లు పంచారు. స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు.

### పెద్దపల్లిలో

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనం ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగాలు మరియు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, రైతులకు, కార్మిక కర్షక వర్గానికి, ప్రభుత్వ ఉద్యోగులకు, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన తెలంగాణను అభివృద్ధి చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పెద్దపల్లి రూరల్‌లో

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో, ఎంఐఎం ఆఫీసులో ,జమాతే ఇస్లామీ హింద్ వారి ఆధ్వర్యంలో, నిర్వహించారు.

### వీర్నపల్లిలో

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామల లోని ప్రభుత్వ కార్యలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్థార్ , పిహెచ్‌సి, ఎంపిడీఓ ,పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ కార్యలయాలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి, విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ అవార్డును స్థానిక తహశీల్థార్ ముక్తార్ పాషా అందుకున్నారు. వేడుకలలో ఎంపిడీఓ బీరయ్య, ఎస్ఐ వేముల లక్ష్మ న్, స్నేహ, మల్లేశంతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులును స్మరించుకుని,వారి బాటలో నడవాలని వారు ప్రతినబూనారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో గొ రక్షక్ జిల్లా అధ్యక్షులు ఆడెపు నరేష్.మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ప్రముఖ్ సాతల్ల లక్ష్మ ణ్,అంకం సతీష్, అవుల చందు,అజయ్,మని చరణ్, పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/నిజాంసాగర్: మండలంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ గుప్తా కుమారుని వివాహ విందు కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు పాల్గొన్నారు. మండలకేంద్రంలో జరిగిన ఈ వేడుకలో నవ దంపతులను ఆయన ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు పిట్లం ఏఎంసీ చైర్మెన్ మనోజ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, పండరి పాల్గొన్నారు.

## బావిలో పడి మహిళా మృతి

ప్రజాపక్షం/మల్యాల : ప్రమాదవశాత్తు వ్యవసాయ బావి లో పడి మహిళా మృతి చెందిన సంఘటన మల్యాల మండలం ముత్యం పేట గ్రామం లో శుక్రవారం చోటు చేసుకుంది.మృతురాలి భర్త,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్యం పేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి(44)తన భర్త అనంత రెడ్డి తో కలిసి శుక్రవారం ఉదయం తమ మొక్క జొన్న పంట ను కోతుల నుండి కాపాడుకోవడానికి కాపాల దారులుగా వెళ్ళారు. లక్ష్మి తన భర్త తో నేను భోజనం చేసి వస్తానని చెప్పి పొలం గట్ల పై నడుచుకుంటూ వెళ్తుండగా కాలు అదుపు తప్పి తమ వ్యవసాయ బావి లో పడిపోయి ఈత రాకపోవడం తో నీట మునిగి ఊపిరాడక మరణించినట్లు ఎస్సై తెలిపారు. ఇంటికి వెళ్ళిన తన బార్య ఇంకా తిరిగి రాలేదని తమ కూతురికి ఫోన్ చేయడం తో ఇంటికి రాలేదని చెప్పడం తో కంగారు పడి చుట్టు పక్కల గాలించడం తో బావిలో విగత జీవిగా కనిపించగానే గట్టిగా కేకలు వేయగా చుట్టు పక్కల వాళ్ళు వచ్చి లక్ష్మి మృత దేహాన్ని బయటికి తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి ఆమె మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించడం తో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి లక్ష్మి మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అంద జేయడంతో అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలి భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## గోదావరి నదిలో దూకి మహిళా ఆత్మహత్య

ప్రజాపక్షం/ధర్మపురి : ఆరోగ్యం క్షీణించిన భర్తను పోషించలేక మహిళా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ కథనంప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన జువ్వాడి పద్మకు బాపుతో వివాహం జరిగింది. చాలా ఏళ్లుగా కంటి సమస్యలను ఎదుర్కొంటున్న బాపుకు ప్రస్తుతం కంటి చూపు పూర్తిగా దూరమవడంతో ఎటువంటి పని చేయలేక ఇంటి వద్దే ఉంటున్నాడు. దీంతో కుటుంబ భారం మోస్తూ పద్మ చిన్న చిన్న వ్యాపారం చేస్తూ భర్తను పోషిస్తుంది. గత కొన్ని రోజులుగా భర్త బాపు ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మంచానికే పరిమితం అయ్యాడు. దీంతో భర్తను పోషించలేక తీవ్ర మనస్తాపానికి గురై శుక్రవారం ఉదయం గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి మేనల్లుడు నాగరాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## ఘనంగా శ్రీకాంతచారి జయంతి వేడుకలు



ప్రజాపక్షం/గొల్లపల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంత్ చారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రం లో విశ్వబ్రాహ్మణ పట్టణ సంఘం అధ్యక్షులు పోలుకల రాజు గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంత్ చారి 39వ జయంతి సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలభక్తుల కిషన్ పాల్గొని శ్రీకాంత్ చారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు .అనంతరం సీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకర పొడిచేటి పొద్దున చీల్చుకుంటూ కాసోజు వెంకట చారి శంకరమ్మ దంపతుల పెద్దకొడుకుగా 1986 ఆగస్టు 15న శ్రీకాంతచారి జన్మించాడు .ఉమ్మడి నల్గొండ జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన వీరిది మధ్యతరగతి కుటుంబం .శ్రీకాంతచారికి రవీంద్ర చారి అనే తమ్ముడు ఉన్నాడు .తండ్రి వెంకటాచారి వ్యవసాయంతో పాటు వృత్తి పనులు చేసేవాడు .శ్రీకాంతచారి అందరి పిల్లల లెక్కనే ఆడుతూ పాడుతూ మస్తు హుషారుగా ఉండేవారని తెలిపారు .స్వాతంత్ర్య దినోత్సవం రోజున పుట్టడంతో స్నేహితులు నువ్వు అదృష్టవంతుడివి అనేవారని చెప్పారు .శ్రీకాంతచారి భగత్ సింగ్ ,అంబేద్కర్ ,సుభాష్ చంద్రబోస్ ఇలా ఎందరో యోధుల చరిత్ర చదివి స్ఫూర్తి పొందారు .ఎవరు సాయం కావాలన్నా కాదనేవాడు కాదని సమాజం హితం కోసం తపించే వాడని అన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొలకల రాజు గణేష్ ,కార్యదర్శి దేవరకొండ కర్ణాకర్ ,మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్ ,శ్రీ కోటి భూమయ్య ,ఎదులాపురం భాస్కరాచారి ,లక్ష్మణ చారి ,తాడూరి సత్యనారాయణ ,శ్యాంసుందర్ ,జనార్ధన్ చారి ,ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,మారం రాజశేఖర్ ,ముస్కు కరుణాకర్ రెడ్డి ,పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ,మండలం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ,యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల కూతురిపై తండ్రి లైంగిక దాడి

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లాలోని నవీపేట్ మండలంలోని ఓ గ్రామంలో దారుణం వెలుగులోకి వచ్చింది. పదేళ్ల కూతురిపై తండ్రి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భాధితురాలి తండ్రి ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు.. గత సంవత్సర కాలంగా అతను కుకింగ్ పనులకు వెళ్తున్నాడు. ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో అతని ఆటో దెబ్బతినడంతో రెండు నెలలుగా ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో తన పదేళ్ల కూతురితో అసభ్యకరంగా ప్రవర్తించడం మొదలు పెట్టాడు. బాధితురాలి తల్లి, ఆగస్టు 14న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ తన భర్త తన పెద్ద కూతురితో అసభ్యకరంగా ప్రవర్తించాడని పేర్కొంది. నిజామాబాద్‌లో అద్దె ఇంట్లో ఉన్నప్పటి నుంచి కూడా ఈ దారుణాలు కొనసాగుతున్నాయని, తన భర్త కూతురికి అశ్లీల వీడియోలు చూపించి, లైంగిక దాడికి పాల్పడ్డాడని తెలిపింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించడంతో భయపడి ఆ బాలిక ఎవరికీ చెప్పలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఆగస్టు 7వ తేదిన తన కూతురిపై మళ్లీ లైంగిక దాడి జరిగిందని, ఆ తరువాత ఆగస్టు 9న రాఖీ పండగ సందర్భంగా తన పుట్టింటికి వెళ్లినప్పుడు కూతురు ఈ విషయాలన్నీ తనతో చెప్పిందని బాధితురాలి తల్లి తెలిపింది. దీనిపై తన కుటుంబ సభ్యులతో కలిసి భర్త కుటుంబ సభ్యులను నిలదీయగా, కేసు పెడితే చంపేస్తామని బెదిరించారని పేర్కొంది. కుల పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఆలస్యంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. భార్య ఫిర్యాదు ఆధారంగా నవీపేట్ పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి సహకారం



ప్రజాపక్షం/ఎడపల్లి: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు. తాజాగా ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న వై.కృష్ణారెడ్డి పాఠశాలకు లక్షలాది రూపాయల విలువైన సహాయాన్ని అందించారు. విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్న సంకల్పంతో ఆయన ఈ కృషి చేస్తున్నారు. గత సంవత్సరం విద్యార్థుల్లో గణిత సామార్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో రూ. లక్ష ఖర్చుతో ఒక ఆధునాతన గణిత ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం అందించారు. ఇది విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తిని పెంచిందని పాఠశాల సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేగాకుండా, ఈ సంవత్సరం విద్యార్థులందరికీ పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో రూ. 45వేల వ్యయంతో ఒక మినీ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కృష్ణారెడ్డి తల్లిదండ్రుల చేతుల మీదుగా ఈ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది. అంతేగాకుండా పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూ. 20వేల విలువైన ప్రింటర్ ను కూడా ఈ సందర్భంగా పాఠశాలకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు వై.కృష్ణారెడ్డికి, ఆయన తల్లిదండ్రులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణారెడ్డి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ స్ఫూర్తిదాయకమైన సేవలకు గుర్తింపుగా కృష్ణారెడ్డి తల్లిదండ్రులను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు, ప్రజాప్రతినిదులు, అధికారులు, ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బిక్షపతి పతాకావిష్కరణ చేసి జెండా వందనం చేశారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిదులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, యువకులు పాల్గొనగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల వద్ద యువకులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పతాకావిష్కరణ చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలానికి చెందిన స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకుడు సయ్యద్ ఇష్తికర్ అలీ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు ఆకాష్, కాలిక్, గంగి రమేష్, కాశయ్య, సిద్దిరామిరెడ్డి, తోట రాజు, వెంకట్‌రెడ్డి, జి.భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ శ్రీనివాస్‌కు పురస్కారం

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి తహశీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. రెండు రోజుల క్రితమే ధర్మపురి తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ జగిత్యాల గ్రామీణ తహశీల్దార్‌గా అందించిన విశిష్ఠ సేవలకు గాను రెవెన్యూ శాఖ పక్షాన ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌ల సమక్షంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పురస్కారం స్వీకరించారు. శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

## వాసవి హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాపక్షం/కొడిమ్యాల: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి వాసవి హైస్కూల్లో 79వ స్వాతంత్ర్య దినత్సోవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో స్పెషల్ గెటప్‌లు అందరిని ఆకట్టుకున్నాయి. జెండా ను ఆవిష్కరణ అనంతరం, ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా చిన్నారులు గోపికలు కృష్ణుడి వేషధారణలోవేసి , ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్ని కృష్ణుడు చిన్నతనంలో వేసిన అల్లరిని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడ్ల సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సిల్వర్ మెడల్స్‌తో సత్కారం

ప్రజాపక్షం/ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన డా. చిగురు ఆదిమలన్ బాబా ముదిరాజ్ స్థాపించిన సిల్వర్ మెడల్స్ అవార్డులను కీ.శే చిగురు లచ్చమ్మ కోటయ్య ముదిరాజ్ చిగురు లక్ష్మణ్ జ్ఞాపకార్థంగా కొండాపూర్, చీకోడ్, గూడెం గ్రామాలకు చెందిన విద్యార్థులకు పదవ తరగతిలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వెండి పథకాలను సోదరుడు అయిన చిగురు వెంకన్న ముదిరాజ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు మెడల్స్‌ను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సిల్వర్ మెడల్స్‌తో విద్యార్థిని విద్యార్థులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశమంలో అన్నదానం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి తన దివంగత తండ్రి 80వ జన్మదిన సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ప్రతి సంవత్సరం వివిధ వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సంవత్సరం గంభీరావుపేటలోని మా వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు శాఖాహారం, స్వీట్లు , పండ్లు అందజేశారు. కార్యక్రమంలో దొంతి అమరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీను, శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్, మహ్మద్‌నగర్ ఉమ్మడి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ప్రజలు, ప్రజాప్రతినిదులు, యువకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మహ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బీజేపి నాయకులు డా.పైడి ఎల్లారెడ్డి సూచనల మేరకు 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఐడీ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంగమణి రాములు, ఉపసర్పంచ్ నవీన్‌గౌడ్, రుద్ర పద్మ, పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ జెండా పండుగ



**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జూనియన్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రహిముద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సత్యనారాయణ, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి వేణుగోపాల్, వ్యవసాయ కార్యాలయంలో ఎఒ గిరీష్ కుమార్,తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తాండూర్:** తాండూర్ మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మండల ప్రత్యేకాధికారి కె. అంజయ్య,తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ జ్యోత్స్న, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారిణి సుస్మా, పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ ఎన్ దేవయ్య, సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ సుబ్బదత్తు మూర్తి, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఇఒ మల్లేశం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు ఝాన్సీ, మండల సబ్ స్టేషన్ వద్ద ఏఈ జాన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డి. కిరణ్‌కుమార్, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా శాఖల కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కాసిపేట:** కాసిపేట మండల వ్యాప్తంగా శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భోజన్న, అదే విధంగాకస్తూర్బా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సరిత, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ నీలా రామచందర్, కాసిపేట ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు చెట్టి శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. సోమగూడెం కె గ్రామ పంచాయతీలో మంచిర్యాల జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సపాట్ శంకర్, కాసిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఆంజనేయులు, ఆయా గ్రామ పంచాయతీల ఎదుట స్పెషల్ ఆఫీసర్లు, కార్యాదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థల్లో, కాసిపేట 1, 2వ గనుల వద్ద మేనేజర్లు, యూనియన్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి పట్టణంలో దేశభక్తితో ఉత్సాహంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, కరెస్పాండెంట్ శ్యాంసుందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మార్కెట్‌లోని టిజిబికెఎస్ కార్యాలయం వద్ద మేడిపల్లి సంపత్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖర్ పటేల్ జాతీయ జెండా ఆవిష్కరిచారు. కాంగెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంతంలోని సంజయ్ గాంధీ విగ్రహ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, యాపల్ రామన్ కాలనీ, నార్లాపూర్ మార్కెట్ సహా వివిధ వార్డులలో కాంగ్రెస్ నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వందే మాతరం, జైహింద్ నిదాలతో దేశభక్తి సందేహాన్ని అందించారు.



**ప్రజాపక్షం/చింతలమానేపల్లి:** మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మడావి దౌలత్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, కర్జెల్లి రేంజ్ అటవీ కార్యాలయంలో ఎఫ్ఆర్ఒ సుభాష్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఇస్లావత్ నరేష్, ఐకేపి కార్యాయలంలో ఎపిఎంమోహన్ లాల్, ఎంఆర్‌పి కార్యాలయంలో ఎంఇఒ జయరాజు, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది , వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఆయా కార్యాలయాల్లో అధికారులు , సిబ్బంది ఉత్సాహంగా దేశభక్తి గేయాలతో ఘనంగా జాతీయ జెండాను ఎగరవేసి అందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుకర్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడి కోట ప్రసాద్ జాతీయ జెండాలను ఎరగవేశారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:** పెంచికల్‌పేట్ మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పలత, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అనిల్ కుమార్, రైతు వేదికలో ఎఓ మనిషా, ప్రాథమిక ఆసుపత్రిలో వైద్యాధికారి, పశు వైద్య అధికారి కార్యాలయంలో పశువైద్య అధికారి రాజేష్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో, పంచాయతీ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు జరుపుకున్నారు.



**ప్రజాపక్షం/జన్నారం:** జన్నారం మండలంలో స్వాతంత్ర దినత్సోవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మడలం లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేశారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గొల్లపల్లి అనూష, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజా మనోహర్, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో , పలు కుల సంఘాల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. పద్రాగస్టును పురస్కరించుకుని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పట్టణంలోని ర్యాలీ నిర్వహించారు.

**ప్రజాపక్షం/ కెరమెరి :** కెరమెరి మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జాతీయజెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిడిఒ అంజాద్ పాషా, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధుకర్, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో మండల అధ్యక్షుడు కూసుంబ్ రావు, బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు తుకారాం, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు అంబాజీ, ఆదివాసీ భవనంలో పెందూర్ మోతిరాం జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/ నస్పూర్ :** మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో శుక్ర వారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. షిర్కే సెంటర్‌లో జాతీయ జెండాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ 78 ఏళ్లుగా పేద, బడుగు బలహీన వర్గాలకు స్వాతంత్ర ఫలాలు అందజేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని



విమర్శించారు. దేశ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి లింగమ రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నాగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టె కిషన్ రావు, పూజారి రామన్న, ఇలవేణి సారంగపాణి, బిసి సాధన సమితి మండల కార్యదర్శి జోగుల ఆంజనేయులు, మండల నాయకులు తంగళ్లపల్లి సురేష్, వేముల సంతోష్, అల్లా లచ్చిరెడ్డి, కోడి వెంకటేశం, కంచం పోచం, ఏవిఎన్ శాస్త్రీ, భోగే ముత్తన్న, ఆడెపు మధుకర్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టిన అమృత్ సరోవర్ (కుంట) ప్రదేశం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎంపిడిఒ ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని ఎన్జీవోస్ కాలనీ గ్రామ పంచాయతీలో ప్రత్యేకాధికారి హోదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ చంద్రశేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సిబ్బంది, గ్రామస్థులు, గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/లక్సెట్టిపేట:** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతో పాటు ఆటలు, పాటలు కూడా అవసరమని సాంఘిక సంక్షస్త్రమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రామ కళ్యాణి అన్నారు. శుక్రవారం లక్సెట్టిపేట్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులతో పరేడ్ నిర్వహించారు. రకరకాల వేషధారణలో పిల్లలు చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పేరెట్స్ కమిటి అధ్యక్షుడు సాతరాజి శ్రీనివాస్, కార్యదర్శి తిరుపతి, కోశాధికారి ఓరగంటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని ఎమ్మార్వోకార్యాలయంలో ఎమ్మార్వో సర్ఫరాజ్,ఎంపీడీవో కార్యాలయంలో సోలమన్ రాజ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై అశోక్ ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో రత్నాకర్ రావు అలాగే మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోప్రభుత్వ కార్యాలయాల్లో, యువకులు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గాంధీజీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం,పోరాటాలు చేసిన త్యాగాలను వీరులను గుర్తు చేశారు. పోరాటాలు చేసిన వ్యక్తులను కొనియాడారు. అలాగే ఎందరో మహానుభావులు మనకు అందించిన స్వేచ్ఛ సౌభ్రాత్రుత్వాలను నిలుపుకుంటూ మన భావితరాలతో సరైన ధిశ నిర్దేశంతో ముందుకు సాగాలని కోరుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



**ప్రజాపక్షం/తానూర్:** మండల కేంద్రమైన తానూర్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రంలోని ఎంపీడీఓ,కార్యాలయంలో ఎంపీడీఓ నసురుద్దీన్,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మహేంద్ర్ నాథ్,విద్యావనరుల కార్యాలయంలో ఎంపీడీఓ నసురుద్దీన్,గ్రామపంచాయతీలో జాదవ్ జాలం సింగ్,రైతు వేదికలో మనీషా,కస్తుర్బా గాంధీ పాఠశాలలోఅలేఖ్య,జిల్లా పరిషత్ పాఠశాలలో తాలోడ్ సాయి బాబు,భగత్ సింగ్ చౌక్లో విట్టల్,ప్రెస్ క్లబ్లో విలేకరి రాందస్,సోసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు నారాయణ రావ్ పటేల్,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జుబేర్, పిఎస్సి హాస్పిటల్లో రమ్య గౌడ్,టిప్పుసుల్తాన్ చౌకలో రఫీక్,ఆయా ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మామడ:** మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో,పాఠశాలల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలవిద్యార్థులు చేసిన భారత ప్రాచీన విద్యైన కళయిరి విన్యాసాలు అందరిని అశ్చర్యకితుల్ని చేశాయి.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దిలావర్పూర్:** మండలంలో 79వ స్వతంత్ర ది నోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,గ్రామాలలో జాతీయ జెండా లను ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.దిలావర్పూర్ తాసిల్దార్ కార్యాలయం లో అజీజ్ అహ్మద్ ఖాన్ జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కృషి వల్ల మన దేశానికి స్వతంత్రం రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో అరుణ రాణి,ఎంపీఓ గోవర్ధన్,ఏ పీఎం బోస్,పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బీర్నంది జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కెనరా విద్యాజ్యోతి పథకంలో భాగంగా కెనరా బ్యాంక్ ఖానాపూర్ బ్రాంచ్ మేనేజర్ సాయికృష్ణ ఆధ్వర్యంలో బీర్నంది పాఠశాలకు చెందిన 5 నుంచి10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు పిట్ల కృఫ, నైతం లక్ష్మి ,గంపల అనుష,అత్రం నాగలక్ష్మి , నైతం మానస,ఈ లక్ష్యానికి కెనరా బ్యాంక్ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం జీఎల్పీ ప్రసాద్,ప్రకాశ్ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కుంటాల:** మండలకేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో చిన్నారులు వేసిన స్వాతంత్ర్య సమరయోధుల అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కమల్ సింగ్,డిటి నరేష్ గౌడ్,ఎంపీడీవో వనజ,ఏపీవో నవీన్,ఫ్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జారం,ఏవో విక్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సోన్:** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని ఊరు,వాడ,ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం,ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో,పోలీస్ స్టేషన్,రైతు వేదికలలో జాతీయ జెండాను సంబందిత అధికారులు ఎగురవేశారు.

## మాదాపూర్ పాఠశాలలో జాతీయ జెండాకు అగౌరవం

**ప్రజాపక్షం/నిర్మల్ /సోన్:** సోన్ మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల( జెడ్పిహె చ్ఎస్) లో జాతీయ జెండాను అగౌరవపరిచిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటలలోపు దించివేయాల్సిన జాతీయ జెండా,శుక్రవారం రోజు సాయంత్రం ఏడు గంటలు దాటినా కూడా అలాగే ఎగురుతూ ఉండటంపై గ్రామస్థులు,దేశభక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది జాతీయ పతాక నియమావళి () ని ఉల్లంఘించడమేనని,ఈ నిర్లక్ష్యానికి కారణమైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.సమాచారం ప్రకారం,శుక్రవారం సాయంత్రం మాదాపూర్ పాఠశాలమీదుగా వెళ్తున్న కొందరు స్థానికులు సాయంత్రం 7 గంటల సమయంలోనూ జెండా అలాగే ఎగురుతూ ఉండటాన్ని గమనించారు.జాతీయ జెండాను సూర్యాస్తమయం లోపు దించివేయడం అనేది ప్రతి పౌరుడి బాధ్యత,ప్రత్యేకించి,ఒక విద్యా సంస్థలో జాతీయ జెండా పట్ల ఇలాంటి నిర్లక్ష్యం చూపించడం విద్యార్థులకు తప్పుడు సందేశాన్ని ఇస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### జాతీయ పతాక నియమావళి ఏం చెబు-తోంది..?

జాతీయ పతాక నియమావళి2002 ప్రకారం,జాతీయ జెండాను సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మాత్రమే ఎగురవేయాలి.సూర్యాస్తమయం అయిన వెంటనే జెండాను గౌరవప్రదంగా దించివేయాలి. జెండాను రాత్రిపూట ఎగురవేయడానికి కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే అనుమతి ఉంటుంది.ప్రత్యేక అనుమతులు అవసరం. మాదాపూర్ పాఠశాలవిషయంలోఈనిబంధనలన్నీ ఉల్లంఘించబడ్డాయి.

### ప్రధానోపాధ్యాయుడివ నిర్లక్ష్యంపై ప్రశ్నలు..

గతంలో కూడా ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతున్నాయని,కానీ పాఠశాల అధికారులు పట్టించుకోవడం లేదని కొందరు గ్రామస్థులు ఆరోపించారు.పాఠశాలకు సెలవు కావడంతో జెండాను దించకుండా వదిలేశారాలేక అది కేవలం నిర్లక్ష్యమా అనేది స్పష్టం కావాల్సిఉంది.ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రధానోపాధ్యాయుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి,ఎందుకంటే,విద్యా సంస్థలు దేశభక్తిని ,జాతీయ చిహ్నాల పట్ల గౌరవాన్ని పెంపొందించే కేంద్రాలుగా ఉండాలి.ఈ ఘటనపై స్థానిక విద్యాశాఖ అధికారులు



స్పందించి,వెంటనే విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దేశభక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, పాఠశాలలకు జాతీయ జెండా నియమావళిపై స్పష్టమైనఆదేశాలు జారీ చేయాలని వారు కోరుతున్నారు.

## విధి నిర్వహణతో పాటు సేవ లక్ష్యంగా సాగుతున్నాం

### జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** విధి నిర్వహణతో పాటు సేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్కుమార్ తెలిపారు. 79వ స్వాతంత్ర దినత్సోవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో ఆసిఫాబాద్ ఎఫ్డిఒ దేవిదాస్ అధ్యక్షతన నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖలో విధి నిర్వహణ ఎన్నో సవాళ్లకు కూడుకున్నదని తెలిపారు. అన్ని సవాళ్లను కూడా అధిగమిస్తూ విధి నిర్వణ చేయడంతో పాటు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని దీనిలో భాగంగా రక్తదాన శిబిరంఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వినియోగించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. శిబిరంలో భాగంగా మొత్తం 62 యూనిట్లు సేకరించగా దీనిలో అటవీశాఖ సిబ్బంది 54 మంది కాగా సామాజిక కార్యకర్తుల 8 మంది ఉన్నట్లు తెలిపారు. అనంతరం రక్తదాతలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్, జిల్లాలోని అటవీరేంజ్అధికారులు యోగేష్, ఝాన్సీరాణి, చంద్రమోహన్, విజయ్ క్రాష్, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.
ఫోటో 15 నిర్మల్ 02

## పుష్పూర్ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని పుష్పూరు గ్రామంలోని పాఠశాల ఆవరణలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన అధ్యాపకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సరస్వతి విగ్రహ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.
ఫోటో 15 నిర్మల్ 14

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న రవి..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న రాజుర గ్రామానికి చెందిన అర్ల రవి ఉత్తమ ఉద్యోగి అవార్డు అందు కున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ,ఎస్పీ జానకి షర్మిల రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ రాజయ్య చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు.పలువురు అధికారులు గ్రామస్తులు రవికి అభినందనలు తెలియజేశారు.

# స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా శుక్రవారం రెపరెపలాడింది. మోర్తాడ్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయందో ఛైర్మన్ బద్దం అశోక్ రెడ్డి జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు. అలాగే స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో తిరుమల జాతీయ పతాకావిష్కరణ చేశారు. విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ సమ్మిరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో హరీష్ రావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తిరుమల, ఐకెపి కార్యాలయంలో ఎపీఎం శ్యామ్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సిఐ గుండప్ప, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బి.రాము, పశువుల హాస్పిటల్‌లో డాక్టర్ గౌతమ్ రాజ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్‌పెద్దన్న, కృష్ణవేణి పాఠశాలలో ప్రిన్సిపాల్ జాబ్రిన్ మోసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం నాయకులు, కళాశాలలో ప్రిన్సిపాల్ పతాకావిష్కరణలు గావించారు.

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శేఖర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బ్రహ్మానందం, పోలీస్‌స్టేషన్ లో ఎస్సై రాజశేఖర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటీ ఛైర్మన్ బూరోల్ల అశోక్, అన్ని ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలలు, గ్రంథాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ జెండాలు ఎగురవేస్తూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన పితామహులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి అమరుల త్యాగాల ఫలితంగా ఈరోజు మనం స్వాతంత్ర్యం సంపాదించి స్వేచ్ఛజీవులుగా జీవిస్తున్నామని ప్రాథమిక ఛైర్మన్ అశోక్ అన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం పునరంకితం కావలని ఆకాంక్షిస్తూ ఒక్క భారతీయ పౌరులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మండల అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రయివేటు కార్యాలయాలలో,పాఠశాలలో జెండా ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్, మండల అభివృద్ధి కార్యాలయంలో శ్రీనివాస్‌రావు, ఐలాపూర్ పద్మశాలి సంఘ అధ్యక్షులు, పోలీసు స్టేషన్ లో ఎస్ఐ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జెండా ఎగురవేశారు. ఐలాపూర్ ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులు అథ్లెటిక్ విన్యాసాలు, భారతమాత వేషధారణ ప్రదర్శించారు. ఎంతో ఆర్భాటంగా అన్ని పార్టీల నాయకులు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ధర్పల్లి:** ఒకప్పుడు ఈ పాఠశాలలో విద్యార్థులు లేక బోసిపోయింది. యువత, గ్రామస్తుల సహకారంతో ఈ సంవత్సరం 57 మంది విద్యార్థులు పెరిగారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తు హాజరయ్యారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మహనీయుల వేషధారణలు అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్నకుమార్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. నాపై నమ్మకంతో విద్యార్థులను పంపించిన తల్లిదండ్రులకు పాఠశాల కోసం పనిచేసిన యువతకు గ్రామస్తుల కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.గత సంవత్సరం 24 మంది విద్యార్థులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నామని ఈ సంవత్సరం 57 మందికి పెంచామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన అందిస్తూ విద్యార్థులను అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ జిన్నా సాయిలు, ఎల్. సాయిలు, సంతోష్, నర్సయ్య, సతీష్, గంగారాం, గ్రామస్తులు భాస్కర్, మహేందర్, రాంచందర్, రమేష్, మోహన్, నవీన్, సాగర్,రవి, గంగాబాపు, ఎర్రన్న, రాజేందర్, సుదర్శన్, భాస్కర్, రాజేశ్వర్, వేణు, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మండలం, పట్టణంలో స్వత్రంత్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, ఎసిపి కార్యాలయంలో ఎసిపి శ్రీనివాస్,ఎంపీడీవో, ఆర్డీవో, పోలీస్ స్టేషన్, ఐసిడిఎస్,అగ్నిమాపక శాఖ కార్యాలయాల్లో భారత స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలోఎంపీడీవో కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగుర వేసి స్వతంత్రర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా కార్యాలయాలఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఎడపల్లి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలకు మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. పలు శాఖల కార్యాలయాల వద్ద మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## షట్పల్లి సొసైటీ ఛైర్మన్ మృతి పట్ల సంతాపం



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని షట్పల్లి పిఎసిఎస్ ఛైర్మన్ సింగిరెడ్డి రాజేశ్వర్ గురువారం రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై మృతి చెందారు. దీంతో శుక్రవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, అధ్యక్షుడు బద్దం అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సింగిరెడ్డి రాజేశ్వర్ మృతి చెందడం పట్ల రెండు నిమిషాల మౌనం పాటించి,నివాళులు అర్పించారు. అంతకుముందు పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో అధ్యక్షుడు అశోక్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవి కాలం మరో ఆరు నెలలు పెంచినందున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వి.మహిపాల్, నవీన్, భూమారెడ్డి, నవీన్, సంఘం కార్యదర్శి కాశీరాం, సిబ్బంది సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ టాపర్‌కు పారితోషికం అందజేత

**ప్రజాపక్షం/నందిపేట్:**నందిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్‌గా నిలిచిన డొంకేశ్వర్ పాఠశాల విద్యార్థులు రజిత, వైశాలిలకు పారితోషికంగా ఐదు వేల రూపాయలు సభ్యులు అందజేశారు. కార్యక్రమంలోసంఘ అధ్యక్షులు గంగుల చిన్నయ్య, కార్యదర్శి నర్సయ్య, సభ్యులు పిస్క గంగాధర్, జగన్ గౌడ్, సురేష్, గంగా గౌడ్, నరేష్, గంగాధర్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మరువలేనిది

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాప్రజా నిలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ స్వాతంత్ర్యసమరయోధుల త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రం ఏర్పాటు చేసిన అధికారులు

**ప్రజాపక్షం/బోధన్:** రాష్ట్రంలోగత రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బోధన్ మండలంలోని బిక్నెల్లి, కల్దుర్కి గ్రామాలను శుక్రవారం అధికారులు సందర్శించారు. గ్రామాలలో వర్షాలకు తడిసి కూలిపోయే స్థితిలో ఉన్న ఇంట్లో నివాసం ఉంటున్న వారిని గుర్తించి అధికారులు వారిని ఖాళీయి చేయించి వారికి గ్రామంలో సురక్షిత ప్రాంతమైన గ్రామ పంచాయతీ భవనం, మహిళ సంఘ భవనం, పాఠశాల గదులలో పునరావాసం ఏర్పాటు చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టి వాతావరణంలో మార్పులు వచ్చేంత వరకు ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే నివాసం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విఠల్, ఎంపీడీవో మధుకర్, రూరల్ సిఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ గంగాధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## వడ్డేపల్లిలో మహిళ అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ సోమవారం నుంచి కనబడటం లేదని ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డేపల్లి గ్రామానికి చెందిన కేతావత్ కవిత(35) వివాహిత ఈ నెల 11న ఇంటి నుంచి బయటకు వెళ్లిందని, శుక్రవారం వరకు ఇంటికి తిరిగి రాలేదు. చుట్టు పక్కల వెతికినా జాడ లభించలేదని,దీంతో కేతావత్ కవిత భర్త సుఖ్‌లాక్ శుక్రవారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నట్లు ఎస్ఐ రమ తెలిపారు.

## విద్యార్థులకు టై, బెల్టుల్ అందజేత

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై, బెల్టులను అందచేసియువకులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ప్రభుత్వపాఠశాలల్లో చదివిన 1999–2000 బ్యాచ్‌కు చెందిన యువకులు సుమారు 8వేల రూపాయాల విలువ గల టై, బెల్ట్‌లను విద్యార్థులకు అందచేశారు.

## గుడి నిర్మాణ, విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మండలంలోని సంఘం గ్రామ మైసమ్మ గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత రూ. 50వేల విరాళం అందించినట్లు బోధన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు తోట శ్రీనివాస్ తెలిపారు. 50వేల రూపాయాల విరాళాన్ని మైసమ్మ గుడి కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్ వెంకట్ రెడ్డి, హనుమంతు, అబ్బారెడ్డి, విఠల్ రెడ్డి, శంకర్, రాములు, బాలు, సిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు సాయిలు, అబ్బులు, సతీష్, మహేందర్, సాయిలు, గంగాధర్



తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలోమహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున సామూహిక వరలక్ష్మి వత్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ధానధర్మ సమర్పణలో మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని పోచారం గ్రామంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. అలాగే వ్రతంలో పాల్గొన్న 50మంది మహిళలకు చీరలు, లక్ష్మీ దేవి పీఠాలను అందచేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వహకులు వెంకట్, సుధ లు మాట్లాడుతూ..అనంతరం మోక్ష ధర్మ




ట్రస్ట్, పోచారం గ్రామ విడిసి సంయుక్తంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.